# బొమ్మాపూర్.. ప్రగతి సూపర్

**ప్రభుత్వ నిధులతో అభివృద్ధిలో ముందంజ**

**రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో బొమ్మాపూర్ అన్నింటా ప్రగతి సాధించింది. పల్లె ప్రగతి కార్యక్రమ అమలు సహా గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రోత్సహిస్తుండడంతో సరికొత్తగా రూపుదిద్దుకుంది. ఒకప్పుడు శిథిల భవనాలు, చెత్తాచెదారంతో నిండిన డ్రైనేజీ, అడుగడుగునా గతుకుల రోడ్లతో దర్శనమిచ్చిన ఊరు ఇప్పుడు అద్దంలా మెరుస్తూ హరితశోభను సంతరించుకున్నది. ఎటుచూసినా పరిశుభ్రమైన వాతావరణం, ఆహ్లాదం పంచే పల్లె ప్రకృతివనాలు, దారుల వెంట హరితహారం మొక్కలతో సరికొత్త అనుభూతినిస్తూ 'బొమ్మాపూర్ సూపర్' అనేలా కనిపిస్తోంది. జీపీ పాలక వర్గం, అధికారుల ప్రత్యేక శ్రద్ధ, ప్రజల భాగస్వామ్యంతో ప్రగతిలో దూసుకుపోతోంది.** - మహదేవపూర్, అక్టోబర్ 2

- ఆహ్లాదకరంగా పల్లె, బృహత్ ప్రకృతి వనాలు
- విశాలమైన రోడ్లు, పరిశుభ్రమైన డ్రైనేజీలు
- 'హరితహరం'తో ఊరంతా పచ్చదనం
- గ్రామంలో హైమాస్ట్ లైట్లతో కొత్త వెలుగులు
- నాడు శిథిల భవనాలు.. నేడు సకల హంగులు
- అవెన్యూ ప్లాంటేషన్‌తో హరిత సొబగులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు


బొమ్మాపూర్ జీపీ

మహదేవపూర్, అక్టోబర్ 2 : గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న ప్రత్యేక నిధులతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ రూపురేఖలు మారిపోయాయి. గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం 'పల్లె ప్రగతి'ని పక్కా అమలుచేసి సకల సౌకర్యాలు సమకూర్చడంతో పరిసరాలన్నీ కళకళలాడుతున్నాయి. ఫలితంగా ఒకప్పుడు అతీగతీ లేక వెలవెలబోయిన ఊరు.. ఇవాళ సీఎం కేసీఆర్ ప్రత్యేక విజన్‌తో మెరిసిపోతున్నది. గ్రామ సర్పంచ్ పద్మారవీందర్‌రెడ్డి ఎప్పటికప్పుడు గ్రామ సభలు నిర్వహించడంతో పాటు వారి సలహాలు, సూచనలు స్వీకరించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన నిధులను పక్కాగా వినియోగిస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించే గ్రామసభల ద్వారా చేపట్టబోయే పనులపై ఇటు పాలక వర్గం, ప్రజలతో చర్చించి పారదర్శకంగా పనులను చేస్తున్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగసామ్యం కావాలని సర్పంచ్ ప్రజలకు అవగాహన కల్పించడంతో సత్ఫలితాలు వస్తున్నాయి. అంతేగాక ఊరి బాగు కోసం గ్రామ ప్రజలు సైతం తమ వంతు సహకారం అందిస్తున్నారు.



పచ్చదనాన్ని నింపుతున్న అవెన్యూ ఫ్లాంటేషన్ చెట్లు

### విశాలమైన రోడ్లు, పచ్చని చెట్లు

గ్రామంలో ప్రభుత్వ నిధులతో ప్రజల సౌకర్యం కోసం విశాలమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. నాడు ఇరుకైన రోడ్లతో ఇబ్బంది పడ్డ ప్రజలు నేడు విశాలమైన రోడ్లతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హరితహారంలో భాగంగా రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలను ప్రత్యేక చొరవతో సంరక్షించడంతో పచ్చని చెట్లుగా మారి బాటసారులకు, గ్రామస్తులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.


పల్లె దవాఖాన

సర్కారు ఇచ్చే నిధులతో గ్రామంలో చెత్త సేకరణ, వాటరింగ్ కోసం ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ కొనుగోలు చేశారు. అలాగే సువిశాలమైన రహదారులు వేశారు. హరితహారంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్ కింద రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థలో ఉండగా నూతన హంగులతో కొత్తది నిర్మించారు. ఇందులో ప్రత్యేక గదులు, ఫర్నిచర్, ఆర్చీ గేట్, ప్రహరీ నిర్మించి వాల్‌రైటింగ్ వేయించారు.అలాగే గ్రామ పంచాయతీ ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పచ్చదనంతో ఆకట్టుకుంటోంది. ప్రధాన కూడలిలో ఎల్ఈడీ హైమాస్ట్ లైట్లు అమర్చడంతో గ్రామానికి కొత్త వెలుగు వచ్చింది. ఇక ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, పల్లె, బృహత్ పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు, చుట్టూ ఫెన్సింగ్, శ్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్డు, ఇంటింటికీ చెత్త సేకరణ కోసం ప్రజలకు ఉచితంగా చెత్త బుట్టల పంపిణీ, డ్రైనేజీల నిర్మాణం, గ్రామంలో పల్లె దవాఖాన మరమ్మతులు చేయించడంతో ఇబ్బందులు తీరాయి. గ్రామంలో ఎప్పటికప్పుడు జీపీ ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారం సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పారిశుధ్యంపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. ప్రజల సమస్యలను త్వరతగతిన పరిష్కరిస్తున్నారు. ఇలా నాడు సౌకర్యాలు లేక ఇక్కట్లు పడ్డ ప్రజలు.. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో సకల సదుపాయాలు అందుబాటులోకి రావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


గ్రామంలో వేసిన సీసీరోడ్డు


బృహత్ పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కలు

### ప్రజల సహకారం వల్లే..



రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ, గ్రామస్తుల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమైంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి ద్వారా బొమ్మాపూర్ ఎంతో మార్పు వచ్చింది. ఎప్పటికప్పుడు జీపీ ట్రాక్టర్‌తో చెత్త సేకరించి సెగ్రిగేషన్ షెడ్డు కు తరలించి వ్యర్థాలు, తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేస్తూ విక్రయిస్తూ జీపీకి అదనపు ఆదాయం తెస్తున్నాం. అవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాలతో గ్రామంలో పచ్చదనం నెలకొంది. ఇటీవల జిల్లా స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అవార్డు రావడం చాలా ఆనందంగా ఉంది. ఇది ప్రజల సహకారంతోనే జరిగింది. గ్రామ అభివృద్ధిలో భాగం అవుతున్న ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

- ఓడేటి పద్మారవీందర్‌రెడ్డి, సర్పంచ్, బొమ్మాపూర్

### బొమ్మాపూర్ జీపీలో చేసిన పనులివీ..

- 9.22 లక్షలతో ట్రాక్టర్, ట్యాంకర్, ట్రాలీ కొనుగోలు
- 3.29 లక్షలతో పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు
- 48.81 లక్షలతో రోడ్లు, డ్రైనేజీలు, గ్రావెల్ కోసం
- 12.1 లక్షలతో పాఠశాలల మరమ్మతులు
- 3.86 లక్షలతో బీపీవీ, పీపీవీకి ఫెన్సింగ్, పోల్స్
- 11.86 లక్షలతో శ్మశానవాటిక నిర్మాణం
- 2.30 లక్షలతో సెగ్రిగేషన్ షెడ్డు నిర్మాణం
- 8.50 లక్షలతో హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు

### ఊరు ఎంతో మారింది..



మా ఊరిలో అన్ని సౌకర్యాలు మెరుగుపడ్డాయి. హరితహారం మొక్కలు, ప్రకృతి వనాలు, విశాలమైన రోడ్లు, హైమాస్ట్ లైట్లతో రూపురేఖలే మారిపోయినయ్. అధికారులు గ్రామాభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నరు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అభివృద్ధి కనిపిస్తాంది. ఇంటింటికీ చెత్త బుట్టలు ఇచ్చారు. రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నరు. మాకు చాలా సంతోషంగా ఉంది.

- మల్లెల మోహన్, గ్రామస్తుడు

- ఇటీవలి వర్షాలకు నిండుగా జల వనరులు
- ఇసురుడు గాలాలతో పడుతున్న జనం
- ఉపాధి పొందుతున్న మత్స్యకారులు, ప్రజలు

# చలివాగులో చేపల వేట..!



టేకుమట్ల, అక్టోబర్ 2 : ఇటీవలి వర్షాలకు కుంటలు, వాగుల్లో ఎక్కడచూసినా చేపలు పుష్కలంగా వచ్చి చేరాయి. వరదలకు కొన్ని ప్రాంతాల్లోనైతే పెద్ద పెద్ద చేపలు కూడా కొట్టుకు రావడం మనం చూశాం. మానుకోట జిల్లాలో అరుదైన క్యాట్‌ఫిష్, బంగారు వర్ణం మీనాలు కూడా మెరిశాయి. ఈ నేపథ్యంలో పెద్ద వాగుల వద్ద భారీగా జలపుష్పాలుండడంతో వాటిని పట్టేందుకు అందరూ ఉత్సాహం చూపుతున్నారు. ఈ క్రమంలో టేకుమట్ల మండలంలోని చలివాగులో వలలతో పాటు ఇసురుడు గాలాలు వేస్తూ వంద మందికి పైగా మత్స్యకారులు, ప్రజలు ఇటు కాలక్షేపంతో పాటు ఉపాధి పొందుతున్నారు. ఈ ఇసురుడు గాలానికి చలివాగులో విసిరే గాలాలతో చేపల వేట సాగిస్తున్నారు. చలివాగులో వెలిశాల–గుమ్మడవెల్లి గ్రామాల మధ్య నిర్మించిన చెక్‌డ్యామ్‌తో వాటర్ స్టోరేజ్ కావడంతో పాటు టేకుమట్ల–రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య వంతెన ప్రాంతంలో వరదకు లోతైన కోత ఏర్పడి భారీగా నీరు నిలిచింది. ఇందులోకి చేపలు పెద్ద మొత్తంలో వచ్చిచేరాయి. దీంతో మత్స్యకారులతో పాటు మండల ప్రజలకు విసురుడు గాలాలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసుకుని వాటికి గోధుమపిండి, మైదాపిండి, తవుడు, కోడిగుడ్డు, బిస్కెట్లు, ఏదైనా కలర్ కలిపి మొత్తని ముద్దలా చేస్తారు. గాలం వైరుకు చివరలో ఒక స్ప్రింగ్‌ని కట్టి దానికి కలిపిన పిండి మిశ్రమాన్ని కట్టి, ఈ పిండిలో గాలాలను పెట్టి స్ప్రింగ్ చుట్టూ కడుతారు. మరో పక్క గాలం వైరును ఒక బాటిల్‌కి గానీ చక్రాలకు గానీ చుట్టి, పిండి ముద్ద ఉన్న గాలాలను వాగులో దూరంగా విసురుతారు. దీంతో చేప వచ్చి ఆ పిండి మిశ్రమాన్ని తిని గాలానికి చిక్కుకోవడంతో ఒడ్డున ఉన్న బాటిల్, చక్రం ఉన్న వైరు నీటిలోకి వెళ్లడంతో వెంటనే గాలాన్ని లాగి చేపను పట్టుకుంటారు. ఈ విసురుడు గాలాలకు ఒక కిలో చేప మొదలు 10 కిలోల చేప వరకు పడుతుందని వారు చెబుతున్నారు. రోజు చలివాగు పరివాహక ప్రాంతంలో వంద మందికి పైగా ఇలా చేపలు పట్టి ఉపాధి పొందుతున్నారు. రోజుకు 5 కిలోల నుంచి 25 కిలోల వరకు పడుతున్నాయంటున్నారు. వీటితో రోజుకు 500 నుంచి 3వేల వరకు వస్తాయని చెబుతున్నారు. చలివాగులో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం చేపలను అధిక సంఖ్యలో పడుతూ ఉపాధి పొందుతున్నారు. కిలోల చొప్పున కాకుండా కొందరు చేపకు ఇంత ధర అమ్మేస్తున్నారు. వినియోగదారులకు కూడా చేపలు చౌకగా వస్తుండడంతో ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.


టేకుమట్ల చలివాగులో విసురుడు గాలం వేస్తున్న రాజు


విసురుడు గాలానికి చిక్కిన చేప

### కాలక్షేపంతో పాటు ఉపాధి



రోజూ ఉదయం బోళ్లు అమ్మడం కోసం ఊళ్లు తిరిగి వస్తాను. వచ్చేవరకు ఎవరూ ఉండరు. అందరూ వ్యవసాయ పనులకు వెళ్తారు. మధ్యాహ్నం సమయంలో నాలుగు విసురుడు గాలాలను పట్టుకుని వాగుకి పోయి చేపలు పడుతా. దీని వల్ల నాకు కాలక్షేపం అవుతుంది. దొరికిన చేపలు ఇంట్లోకి వంటకు పనికొస్తయ్. మిగిలినియి మా ప్రాంతంలోని చుట్టుపక్కల వారికి చౌకగా ఇస్తున్నా. ఆదాయం కూడా వస్తుంది. వాగు చుట్టూ(వాగు అవతల, ఇవతల) చేపలు పట్టే అందరినీ చూస్తూ సంతోషంగా గడుపుతూ ఉపాధి పొందుతున్నం.

- తూర్పాటి చిన్న శంకర్, టేకుమట్ల

# అల్లరి

ALLARI

### పెద్దల మాట



నూనె వేస్తూ ఉంటేనే దీపం వెలుగుతుంది. మనం ప్రేమ చూపిస్తుంటేనే.. మనపైన ప్రేమ అనే ప్రకాశం పడుతుంది.

- మదర్ థెరిస్సా

### తెలుసుకుందాం



1. విద్యుదయస్కాంతం తయారీకి దేన్ని వాడతారు? ● మెత్తని ఇనుము
2. 'మోదుగుపూలు' నవలను ఎవరు రచించారు? ● దాశరథి రంగాచార్య
3. ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపం ఏది? ● గ్రీన్ ల్యాండ్

### పదసృష్టి



కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Nothing

Ex : Thin

## కథ: సమయం విలువ

పూర్వం హరి – గిరి అనే ఇద్దరు దోస్తులు ఉండేవాళ్లు. హరి రాజభవనంలో ఖజానాను చూసుకొనే ఉద్యోగం చేస్తుండేవాడు. గిరి మాత్రం ఏ పనీ చేయకుండా, సోమరిగా తిరిగేవాడు. ఒకరోజు గిరితో.. ''ఏదైనా పని చేసుకోవచ్చు కదా! ఊరికే ఇలా ఉంటే ఎలా?'' అని సలహా ఇచ్చాడు హరి. దానికి గిరి.. ''నాకు ఎవరూ పని ఇవ్వడం లేదు. ఎందుకంటే నేనంటే పడనివాళ్లు.. నేను చాలా బద్ధకస్తుణ్నని నాపై తప్పుడు ప్రచారం చేశారు!'' అని బదులిచ్చాడు. అప్పుడు హరి.. ''నేను ఎలాగూ ఖజానా చూసుకునే ఉద్యోగమే చేస్తున్నాను కదా! అక్కడి ధనాగారంలోని డబ్బును లెక్కపెట్టడానికి నీతిమంతులైన ఉద్యోగులు కావాలి. నువ్వు రేపు ఉదయాన్నే రాజ భవనానికి రా! పనికి తగ్గ ఫలితం ఉంటుంది!'' అని చెప్పాడు. గిరి ఇంటికి వెళ్లి తన భార్యతో విషయం చెప్పాడు. వెంటనే ఆమె కూడా.. ''ధనాగారంలో పని అంటే.. ఎంతో గౌరవం! నువ్వు రేపు ఉదయాన్నే వెళ్లి పనిలో చేరు!'' అని చెప్పింది.



తెల్లవారి ఆలస్యంగా నిద్రలేచాడు హరి. ఉద్యోగానికి వెళ్లాలని భార్య తొందరపెట్టినా.. హరి ఏమాత్రం పట్టించుకోలేదు. ''ఇప్పుడే ఎందుకు తొందర? ధనాగారం తెరవడానికి చాలా సమయం పడుతుంది. నేను భోజనం చేసి వెళ్తా! ముందైతే నాకు అన్నం పెట్టు!'' అన్నాడు. కడుపునిండా తిని, ఇంట్లోనే ఓ గంటసేపు విశ్రాంతి తీసుకున్నాడు. తర్వాత నెమ్మదిగా లేచేసరికి మధ్యాహ్నం అయింది. ఆదరాబాదరాగా రాజభవనానికి బయల్దేరాడు. అది ఎండకాలం. దాంతో నడక వల్ల తీవ్రంగా అలసిపోయి.. మార్గమధ్యలో చెట్టు కింద ఆగి విశ్రాంతి తీసుకున్నాడు. అలసిపోయి ఉండటంతో.. వెంటనే కన్ను అంటుకుంది. నిద్ర లేచేసరికి పొద్దు వాలుతున్నట్లు గుర్తించాడు. హడావుడిగా లేచి.. మళ్లీ నడక మొదలుపెట్టాడు. తాను రాజభవనానికి చేరుకునే సరికే.. చీకటి పడే వేళయ్యింది. అప్పటికే ధనాగారంలో పనిచేసేవాళ్లంతా వెళ్లిపోయారు. హరి కూడా గిరి కోసం ఎదురు చూసీచూసీ, ధనాగారానికి తాళం వేసి వెళ్లిపోయాడు. గిరి వచ్చేసరికి మూసి ఉన్న ధనాగారం తలుపుల దగ్గర భటులు కావలి కాస్తూ కనిపించారు. దాంతో చేసేది లేక చింతిస్తూ.. ఇంటి దారిపట్టాడు. తన సోమరితనం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని బాధపడ్డాడు. సమయం విలువైందని గ్రహించకుండా దోస్తు ఇచ్చిన అవకాశాన్ని కోల్పోయాడు.

- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి

**జవాబులు**

పూరించండి : BICYCLE, BAG




### టంగ్ ట్విస్టర్స్

Green glass globes glow greenly.

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా: zindagi@ntnews.com

### పూరించండి

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి




### లిటిల్ హ్యాండ్స్

ఎ. వల్లభ్, సిద్దిపేట

